GROUP - B

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

(16వ శాసనసభ ఏడవ సమావేశం)

2026వ సం॥ ఆగస్టు, 18వ తేది, మంగళవారం

వాగ్రూపమున అడుగబడు ప్రశ్నల జాబితా

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

(SEVENTH SESSION OF 16TH LEGISLATIVE ASSEMBLY)

## List of Questions for Oral Answers

**Tuesday, the 18th of August, 2026**

11.

### వడ్డీలేని రుణాల రుణపరిమితి పెంపు

**1702 -** డా. దాసరి సుధ:- ఎం.ఎస్.ఎం.ఇ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో గత రెండు సంవత్సరాల్లో ఎస్‌హెచ్‌జి (స్వయం సహాయక సంఘాలు)లకు విడుదల చేసిన వడ్డీలేని రుణాల వివరములు ఏమి;

(ఆ) వడ్డీలేని రుణాల పరిమితిని రూ.3లక్షల నుండి రూ.10లక్షలకు పెంచారా; అయినచో, ఆ వివరములు ఏమి?

12.

### గ్రామ పంచాయతీల ఉన్నతీకరణ

**1568-** శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి :- పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో 25,000 కంటే ఎక్కువ జనాభా కలిగిన గ్రామపంచాయతీలను పురపాలక సంఘాలుగా ఉన్నతీకరించేందుకు ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా;

(ఆ) అయినచో, కోవూరు గ్రామపంచాయతీ కూడా పురపాలక సంఘాల ఉన్నతీకరణ జాబితాలో ఉందా;

(ఇ) అయినచో, ఎప్పటిలోగా ఉన్నతీకరణ పూర్తవుతుంది, ఆ వివరములు ఏమి?

13.

### కొబ్బరి తోటలు

**1733-** శ్రీ గిడ్డి సత్యనారాయణ:- వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో, ముఖ్యంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వృద్ధాప్య దశకు చేరుకున్న కొబ్బరి తోటల విస్తీర్ణం ఎంత;

11.

### ENHANCEMENT OF LOAN AMOUNT OF VADDILENI RUNALU

**1702 -** Dr. Dasari Sudha:- will the MINISTER FOR MSME be pleased to state:

(a) the details of interest-free (Vaddileni Runalu) loans released to SHGs (Self Help Groups) during the last two years in the State;

(b) whether the limit of interest-free loans has been enhanced from Rs.3 lakhs to Rs.10 lakhs; if so, the details thereof?

12.

### UPGRADATION OF VILLAGE PANCHAYATS

**1568 -** Smt. Vemireddy Prashanthi Reddy:- will the MINISTER FOR MUNICIPAL ADMINISTRATION be pleased to state:

(a) whether there are any proposals to upgrade the Village Panchayats having a population of more than 25,000 as Municipalities in the State;

(b) if so, whether the Kovur Grama Panchayat is also in the upgradation list;

(c) if so, when will the upgradation completed and the details thereof?

13.

### COCONUT PLANTATIONS

**1733-** Sri Giddi Satyanarayana:- will the MINISTER FOR AGRICULTURE be pleased to state:

(a) the extent of senile coconut plantations in the State, particularly in Dr. B.R. Ambedkar Konaseema district;

(ఆ) కొబ్బరితోటల పునరుజ్జీవనం మరియు తిరిగి నాటే కార్యక్రమాలను అమలు చేయుటకు కేంద్ర ప్రభుత్వం లేదా కొబ్బరి అభివృద్ధి బోర్డుతో ప్రభుత్వం సంప్రదించినదా; అయినచో, ఆ వివరములు ఏమి;

(ఇ) అర్హులైన కొబ్బరి రైతులకు కొత్త కొబ్బరి మొక్కలు, ఆర్థిక మరియు సాంకేతిక సాయాన్ని అందించుటకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా; అయినచో, ఆ వివరములు ఏమి?

(b) whether the Government has consulted the Central Government or the Coconut Development Board for implementing rejuvenation and replanting programmes; if so, the details thereof;

(c) whether there is any proposal with the Government to provide new coconut seedlings, financial and technical assistance to the eligible coconut farmers, if so, the details thereof?

14.

## స్లీపర్ బస్సులలో అగ్ని ప్రమాదాలు

**1681-** శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి:- రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రైవేటు స్లీపర్ బస్సుల్లో తరచుగా సంభవిస్తున్న అగ్ని ప్రమాదాల వల్ల ప్రయాణికులు తమ ప్రాణాలు కోల్పోతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించినదా;

(ఆ) రాష్ట్రంలో ప్రైవేటు మరియు ప్రభుత్వరంగాల్లో నమోదైన స్లీపర్ బస్సుల సంఖ్య ఎంత;

(ఇ) ఆ అగ్ని ప్రమాదాల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమి?

14.

## FIRE ACCIDENTS IN SLEEPER BUSES

**1681-** Sri Kotamreddy Sridhar Reddy :- will the MINISTER FOR TRANSPORT be pleased to state:

(a) whether the Government has noticed that passengers are losing their lives due to frequent fire accidents in private sleeper buses in the State;

(b) the number of sleeper buses registered in private and Government Sectors in the State;

(c) the action being taken by the Government to prevent those fire accidents?

15.

## విశాఖపట్నంలో వాయు నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలు

**1742-** శ్రీ సిహెచ్. వంశీకృష్ణ శ్రీనివాస్:- ఉప ముఖ్యమంత్రి(పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి) దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) విశాఖపట్నం నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పోర్టు ప్రాంతంలో అదనపు దుమ్ము నియంత్రణ వ్యవస్థలు, ఫాగ్ కేనన్లు, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి మరియు రియల్-టైమ్ వాయు నాణ్యత పర్యవేక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా;

(ఆ) అయినచో, ఆ వివరములు ఏమి?

15.

## AIR QUALITY MONITORING STATIONS IN VISAKHAPATNAM

**1742 -** Sri Ch. Vamsi Krishna Srinivas:- will the DEPUTY CHIEF MINISTER (PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT) be pleased to state:

(a) whether the Government has any proposal to install additional Dust Suppression Systems, Fog Canons, development of Green belt and Real-time air quality monitoring stations at Port area, in view of the health of the people of Visakhapatnam Constituency;

(b) if so, the details thereof?

16.

## "ఉన్నతి పథకం"

**1671 -** శ్రీమతి మిరియాల శిరీష దేవి, శ్రీమతి నెలవల విజయశ్రీ:- ఎం.ఎస్.ఎం.ఇ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) దళిత, గిరిజన మహిళా స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళల సాధికారత కోసం ఉద్దేశించిన "ఉన్నతి పథకం" కింద కేటాయించిన నిధులు దుర్వినియోగం అయిన విషయం ప్రభుత్వం గుర్తించినదా;

(ఆ) అయినచో, ఆ వివరములు ఏమి;

16.

## "UNNATHI SCHEME"

**1671 -** Smt. Miriyala Sirisha Devi, Smt. Nelavala Vijayasree:- will the MINISTER FOR MSME be pleased to state:

(a) whether the Government has noticed that the funds allocated under the "Unnathi Scheme" for the empowerment of women belonging to SC, ST Women Self-Help Groups, have been misappropriated ;

(b) if so, the details thereof;

(ఇ) బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమి?

(c) the action taken by the Government against the persons responsible?

17.

## ప్రధాన దేవాలయాల్లో అర్చకులు మొదలైన నియామకాలలో స్థానికులకు ప్రాధాన్యత

## PRIORITY TO LOCAL PEOPLE IN APPOINTMENTS OF ARCHAKAS ETC IN MAIN TEMPLES

**1599**- డా.వాల్మీకి పార్థ సారధి:- దేవాదాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని దేవాలయాల్లో అర్చకులు, వేదపండితులు, పరిచారకులు మరియు ఇతర ధార్మిక సిబ్బంది నియామకాల్లో జోనల్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఆ) రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో నియామకాల విషయంలో రాయలసీమ ప్రాంతానికి చెందిన అర్చకులు, వేద పండితులకు అన్యాయం జరుగుతున్న విషయం ప్రభుత్వం గుర్తించినదా;

(ఇ) శ్రీశైలం, మహానంది, శ్రీకాళహస్తి మరియు కాణిపాకం వంటి ప్రధాన దేవాలయాల్లో నియామకాల్లో స్థానికులకు ప్రాధాన్యత కల్పించుటకు తీసుకున్న చర్యలు ఏమి;

(ఈ) ఇటీవల జారిచేసిన నోటిఫికేషన్లను రాయల సీమ జోన్‌కు అనుగుణంగా సవరించి, స్థానిక నిరుద్యోగ అర్చకులు, వేదపండితులకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉన్నదా;

(ఉ) అయినచో ఆ వివరములు ఏమి?

**1599** - Dr. Valmiki Partha Sarathi :- will the MINISTER FOR ENDOWMENTS be pleased to state:

(a) whether the Government is contemplating to implement the Zonal system in the recruitment of Archakas, Vedic Scholars, Paricharakas and other religious staff in the Temples of the State;

(b) whether the Government noticed that injustice is meted out to Archakas and Vedic Scholars belonging to the Rayalaseema region in recruitment in the major Temples of the State;

(c) the steps being taken to give priority to locals in recruitment in major temples like Srisailam, Mahanandi, Srikalahasthi and Kanipakam;

(d) whether there is any proposal to revise the recently issued notifications considering the Rayalaseema zone and provide employment opportunities to local unemployed Archakas and Vedic Scholars;

(e) if so, the details thereof?

18.

## వాహనాలపై రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు

## REFLECTIVE STICKERS ON VEHICLES

**1653** - శ్రీ మొహమ్మద్ నసీర్ :- రవాణా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) నిబంధనల ప్రకారం భారీ వాహనాలపై రిఫ్లెక్టివ్ స్టిక్కర్లు లేకపోవడం మరియు టెయిల్ లైట్లు పనిచేయకపోవడం వల్ల రహదారులపై ప్రమాదాలు జరుగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ విషయంలో తీసుకుంటున్న నివారణ చర్యలు ఏమి;

(ఇ) లోపభూయిష్ట వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు(ఎఫ్‌సి) జారీ చేయకుండా తీసుకున్న పర్యవేక్షణ చర్యల వివరాలు ఏమి;

(ఈ) టోల్ ప్లాజాల వద్ద తనిఖీలు నిర్వహించడం ద్వారా ఉల్లంఘనలను నిరోధించేందుకు ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

(ఉ) అయినచో, ఆ వివరములు ఏమి?

**1653** - Sri Mohammed Naseer:- will the MINISTER FOR TRANSPORT be pleased to state:

(a) whether it is a fact that accidents are taking place by the heavy vehicles, for not carrying the Reflective stickers and misfunction of Tail lights on their bodies, as per regulations;

(b) if so, the preventive measures being taken in this regard;

(c) the details of supervisory measures taken for non-issuance of Fitness Certificates (FC) to the defective vehicles;

(d) whether there is any proposal with the Government to constitute a Special Task Force to prevent violations by conducting inspections at Toll Plazas;

(e) if so, the reasons thereof?

19.

## కాఫీ రైతులకు పరిహారం

**1577-** సర్వశ్రీ రేగం మత్యలింగం, మత్స్యరాస విశ్వేశ్వర రాజు:- వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) ఈ ఏడాది అరకులో కాఫీ బెర్రీ వ్యాధి (సిబిడి) కారణంగా వేలాది ఎకరాల్లోని కాఫీ తోటలకు తీవ్ర నష్టం వాటిల్లిన విషయం ప్రభుత్వానికి విదితమేనా;

(ఆ) అయినచో, ప్రభావిత ప్రాంత విస్తీర్ణం, నష్టపోయిన రైతుల సంఖ్య, చెల్లించిన పరిహారం ఎంత;

(ఇ) ఆ వివరములు ఏమి?

20.

## రాష్ట్రంలో కొత్త ఓడరేవులు, ఫిషింగ్ హార్బర్లు

**1763-** సర్వశ్రీ సోమిరెడ్డి చంద్ర మోహన్‌రెడ్డి, శ్రీమతి గౌతు శిరీష, కాగిత కృష్ణ ప్రసాద్:- రహదారులు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయాలు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రతిపాదించిన మరియు ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న కొత్త ఓడరేవులు, ఫిషింగ్ హార్బరుల సంఖ్య ఎంత; ప్రాజెక్టువారీగా మరియు జిల్లాలవారీగా వివరములు ఏమి;

(ఆ) ఆ ప్రాజెక్టుల అంచనా వ్యయం, ఇప్పటివరకు కేటాయించిన, విడుదల చేసిన మరియు ఖర్చు చేసిన నిధుల వివరములు ఏమి;

(ఇ) భూసేకరణ, పర్యావరణ మరియు సిఆర్‌జెడ్ అనుమతులు, బ్రేక్ వాటర్లు, జెట్టీలు, డ్రెడ్జింగ్, ఇతర మౌలిక సదుపాయాల కల్పన యొక్క ప్రస్తుత స్థితి ఏమి;

(ఈ) ఆ ఓడరేవులు మరియు ఫిషింగ్ హార్బరుల నిర్మాణం పూర్తయిన పిమ్మట ఆర్థిక వృద్ధి, ఎగుమతులు, మత్స్యకారుల జీవనోపాధి మరియు ఉపాధి కల్పనలపరంగా ప్రభుత్వం అంచనావేసిన ప్రయోజనాలు ఏమి?

అమరావతి
16.08.2026

ప్రసన్న కుమార్ సూర్యదేవర
సెక్రటరీ-జనరల్, శాసనవ్యవస్థ

19.

## COMPENSATION TO COFFEE FARMERS

**1577 -** Sarvasri Regam Matyalingam, Matsyarasa Visweswara Raju:- will the MINISTER FOR AGRICULTURE be pleased to state:

(a) whether the Government is aware that thousands of acres of coffee paintations in Araku have suffered severe damage due to Coffee Berry Disease (CBD) this year;

(b) if so, the extent of area affected; the number of affected farmers and the compensation paid;

(c) the details thereof?

20.

## NEW PORTS AND FISHING HARBOURS IN THE STATE

**1763 -** Sarvasri Somireddy Chandra Mohan Reddy, Smt. Gouthu Sireesha, Kagitha Krishnaprasad:- will the MINISTER FOR ROADS AND BUILDINGS be pleased to state:

(a) the project-wise and district-wise details of new Ports and Fishing harbours proposed and under construction in the State;

(b) the total estimated cost, funds allocated, released and spent so far on those projects;

(c) the present status of land acquisition, environmental and CRZ clearances and Construction of breakwaters, Jetties, Dredging, and other infrastructure;

(d) the benefits estimated by the Government upon the completion of those ports and fishing harbours in terms of economic growth, exports, livelihood of fishermen and employment generation?

Amaravati
16.08.2026

**PRASANNA KUMAR SURYADEVARA**
Secretary-General to Legislature

Printed by the Commissioner of Printing, at A. P. Legislative Assembly Printing Press, Amaravati

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## SESSION-VII

**L.A.Q.No.1702 (S)**

**Notice given by:**
Smt. Dasari Sudha, M.L.A.

Will the Minister for MSME, SERP, NRI Empowerment & Relations be pleased to state:

## QUESTION

**a)** the details of interest-free (Vaddileni Runalu) loans released to SHGs (Self Help Groups) during the last two years in the State;

**b)** whether the limit of interest-free loans has been enhanced from Rs.3 lakhs to Rs.10 lakhs; if so, the details thereof.

## PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (RD.I) DEPARTMENT

## ANSWER

**a)** Yes Sir, during 2024-2025, an amount of Rs. 233.75 Crs was given to 42,070 SHGs and during 2025-2026, an amount of Rs.222.55 Crs was given to 35,132 SHGs.

**b)** The Interest Subvention Scheme is being implemented for loan outstanding amounts up to Rs.5.00 lakh from 2024 onwards under NRLM, through banks.

**(THE ABOVE ANSWER HAS BEEN APPROVED BY THE HON'BLE MINISTER FOR MSME, SERP, NRI EMPOWERMENT & RELATIONS)**

for Ex-Officio Secretary to Government

To
The Secretary General to State Legislature, A.P. Legislative Assembly.
(300 copies in both English and Telugu version)

**Copy to:**
The Chief Executive Officer, SERP, Vijayawada.
The Assistant Secretary to Chief Minister.

**[p.t.o]**

The PS to Secretary to Chief Minister
The OSD to Hon'ble Minister (MSME, SERP, NRI Empowerment & Relations)
The Director of Translations Department
The P.S. to Spl. C.S to Govt., (FAC), PR & RD Department.
The P.S. to Ex-Officio Secretary to Government, PR & RD Department.
The PR & RD (General) Department.
The General Administration (L&C) Department.
e-file.C.No.3371636.

**U.O.Note No.3371636/RD.I/A2/2026, Dated:17-08-2026**

11

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**7వ సమావేశం**

**ప్రశ్న నెం : 1702** **డా. దాసరి సుధ,**
**ఎం.ఎల్.ఏ.**

**గౌరవనీయులైన ఎంఎస్ఎంఈ, ఎస్ఈఆర్‌పి, ఎన్ఆర్ఐ సాధికారత & సంబంధాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

**ఎ)** **రాష్ట్రంలో గత రెండు సంవత్సరాల్లో ఎస్‌హెచ్‌జి (స్వయం సహాయక సంఘాలు)లకు విడుదల చేసిన వడ్డీలేని రుణాల వివరాలు ఏమిటి ;**

**బి)** **వడ్డీలేని రుణాల పరిమితిని రూ.3 లక్షల నుండి రూ.10 లక్షలకు పెంచడమయిందా ; అయితే, దానికి సంబంధించిన వివరాలు ఏమిటి ;**

**సమాధానం**

**ఎ)** **అవునండీ. 2024-2025 సంవత్సరంలో 42,070 స్వయం సహాయక సంఘాలకు రూ.233.75 కోట్ల మొత్తాన్ని మరియు 2025-2026 సంవత్సరంలో 35,132 స్వయం సహాయక సంఘాలకు రూ.222.55 కోట్ల మొత్తాన్ని అందించడం జరిగింది.**

**బి)** **ఎన్ఆర్ఎల్ఎం పథకం కింద, 2024 నుండి బ్యాంకుల ద్వారా రూ.5.00 లక్షల వరకు ఉన్న రుణ నిల్వ పై 'వడ్డీ రాయితీ పథకం' అమలు చేయడమవుతున్నది.**

**(పై సమాధానం గౌరవనీయులైన ఎంఎస్ఎంఈ, ఎస్ఈఆర్‌పి, ఎన్ఆర్ఐ సాధికారత & సంబంధాల శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది)**

**పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి (ఆర్‌డి.I) శాఖ**

**యు ఓ.నోట్ నెం. 3371636/ఆర్‌డి.I/ఏ2/2026, తేది: 17.08.2026**

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## SESSION: VII

**LAQ No.1568 (Starred Question)** **Notice given by**
Smt. Vemireddy Prashanthi Reddy, MLA

Will the Minister for Municipal Administration and Urban Development be pleased to state:

## QUESTION

a) whether there are any proposals to upgrade village Panchayats with a population more than 25000 to Municipalities in the State;

b) If so, the Kovur Grama Panchayat is also in the Municipality upgradation list;

c) If so, by when the upgradation will be completed and the details thereof?

## MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (G) DEPARTMENT

## ANSWER

a) No, Sir. There are NO proposals for upgradation of Gram Panchayats. The boundaries of Administrative Units are frozen in view of ongoing Census Operation up to 31.03.2027.

b) Does not arise.

c) Does not arise.

**(THE ABOVE ANSWER HAS BEEN APPROVED BY HON'BLE MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT)**

**for PRINCIPAL SECRETARY TO GOVERNMENT**

To
The A.P. Legislative Assembly (Qns.) Department.
(with 300 copies each in both English & Telugu versions)
Copy to:
The P.S to Principal Secretary to Hon'ble Chief Minister, CMO, Velagapudi.
The A.S to Hon'ble Chief Minister of A.P.
The OSD to Hon'ble Minister, MA&UD Department
The P.S. to Principal Secretary to Government, MA&UD Department.
The General Administration (L&C) Department.
The MA&UD (Coordn.) Department.
The Director of Translation with a request to translate into Telugu.
Sf/Sc.

**(U.O.Note.No. 3382258 /G/2026, MA&UD(G)Dept., Dt:16-08-2026)**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

7వ సమావేశం

ప్రశ్న నెం:1568

శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి,
ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా;

ఎ) రాష్ట్రంలో 25000 కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలను పురపాలక సంఘాలుగా (మున్సిపాలిటీలుగా) స్థాయికరించే ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా;

బి) అయితే, మున్సిపాలిటీల స్థాయికరణ జాబితాలో కోవూరు గ్రామ పంచాయతీ కూడా ఉందా;

సి) అయితే, ఈ స్థాయికరణ ఎప్పటికల్లా పూర్తవుతుంది మరియు దానికి సంబంధించిన వివరాలు ఏమిటి?

## సమాధానం

ఎ) లేదండీ. గ్రామ పంచాయతీల స్థాయికరణకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదనలు లేవు. కొనసాగుతున్న జనాభా లెక్కల ప్రక్రియ దృష్ట్యా 31.03.2027 వరకు పరిపాలనా యూనిట్ల సరిహద్దులు నిలిపివేయబడ్డాయి.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(పై సమాధానం గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది)

పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి (జి) శాఖ

యు.ఓ.నోటు.నెం.3382258/జి/2026, తేదీ:16-08-2026

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
SESSION:VII

**"Coconut Plantation"**

L.A.Q No.1733(Starred)

Notice given by:
Sri Giddi Satyanarayana, MLA

Will the Minister for Agriculture be pleased to state:

**QUESTION**

**a)** The extent of coconut plantations that become senile in the State, particularly in Dr. B.R. Ambedkar Konaseema district;

**b)** Whether the Government has consulted the Central Government or the Coconut Development Board for implementing rejuvenation and replanting programmes; if so, the details thereof;

**c)** Whether there is any proposal with the Government to provide new coconut seedlings, financial and technical assistance to eligible coconut farmers; if so,the details thereof?

AGRICULTURE AND COOPERATION (H&S) DEPARTMENT

**ANSWER**

**a)** Coconut is cultivated in an extent of 1.18 lakh ha. in the state and 0.36 Lakh Ha in Dr.B.R. Ambedkar Konaseema district. In Dr.B.R. Ambedkar Konaseema district among the cultivating land approximately 10,000 Ha was senile.

**b)** Yes Sir. The Government, in consultation with Coconut Development Board (CDB), GoI, is implementing the Replanting and Rejuvenation of Coconut Gardens scheme. In Dr. B.R. Ambedkar Konaseema District, an area of 5,250 Ha has been covered under the scheme during 2017-18 to 2024-25.

**c)** Financial assistance for new coconut plantations is provided under the following schemes, with technical support from Horticulture Department, Coconut Development Board (CDB) and Dr. YSR Horticultural University:

1.Coconut Development Board (CDB) – Area Expansion Programme (AEP)

**Objective:** Promotion of new coconut plantations in suitable areas.

**Assistance:** Subsidy of Rs.56,000/- per Ha, released in 2 equal instalments of Rs.28,000/- each over 2 years.

2. MGNREGS / VB-GRAM (G) – Horticulture Plantation Component

**Assistance:** Rs.2,47,950/- per Ha for pitting, planting, inputs and labour for 3 years.

**Benefit:** Aims to support small and marginal farmers through integrated horticulture development under MGNREGS.

(THE ABOVE ANSWER HAS BEEN APPROVED BY THE HON'BLE MINISTER FOR AGRICULTURE, COOPERATION, MARKETING, ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT& FISHERIES)

for EX-OFFICIO SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Andhra Pradesh Legislative Assembly (Qns.) Department.

**Copy to:**
The Director of translation, Secretariat Branch,
The P.S. to Secy. to Chief Minister.
The O.S.D. to Hon'ble Minister (Agri.).
The P.S. to Ex-Officio Special Chief Secretary to Government,
Agriculture & Cooperation Department.
The Assistant Secretary to Chief Minister (6 copies)
The General Administration (General, L&C) Department.
The Agriculture & Cooperation (Agri.VI) Department.
SF/SC.

Agriculture & Cooperation (H&S) Department
U.O.Note.No.3378512/HORT/2026-HS, Dated:16.08.2026.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
7 వ సమావేశం
"కొబ్బరి తోటల పెంపకం"

ప్రశ్న నెం.1733 శ్రీ గిడ్డి సత్యనారాయణ
ఎం.ఎల్.ఎ.,

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) రాష్ట్రంలో, ముఖ్యంగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో, కాపుడిగిన కొబ్బరి తోటల విస్తీర్ణం ఎంత?

బి) తోటల పునరుజ్జీవనం మరియు తిరిగి నాటడం వంటి కార్యక్రమాలను అమలు చేయడానికి ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం లేదా కొబ్బరి అభివృద్ధి మండలిని సంప్రదించిందా? అయితే, ఆ వివరాలు ఏమిటి;

సి) అర్హులైన కొబ్బరి రైతులకు కొత్త కొబ్బరి మొక్కలు, ఆర్థిక మరియు సాంకేతిక సహాయం అందించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా? అయితే, ఆ వివరాలు ఏమిటి?

సమాధానం

ఎ) రాష్ట్రంలో 1.18 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 0.36 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో కొబ్బరి సాగు జరుగుతోంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని సాగు భూమిలో సుమారు 10,000 హెక్టార్ల విస్తీర్ణంలోని తోటలు కాపుడిగినవిగా గుర్తించడమయింది.

బి) అవునండీ. కేంద్ర ప్రభుత్వానికి చెందిన కొబ్బరి అభివృద్ధి మండలి (సిడిబి)తో సంప్రదింపులు జరిపి, 'కొబ్బరి తోటల పునరుజ్జీవనం మరియు తిరిగి నాటడం' పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది. 2017-18 నుండి 2024-25 వరకు సదరు

పథకం కింద డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో, 5,250 హెక్టార్ల విస్తీర్ణం పరిధిలోకి తీసుకురావడమయింది.

సి) ఉద్యానవన శాఖ, కొబ్బరి అభివృద్ధి మండలి (సిడిబి) మరియు డాక్టర్ వై.ఎస్.ఆర్. ఉద్యానవన విశ్వవిద్యాలయం నుండి సాంకేతిక సహకారంతో, కొత్త కొబ్బరి తోటల పెంపకానికి ఈ క్రింది పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించడమవుతుంది:

1. కొబ్బరి అభివృద్ధి మండలి (సిడిబి) - విస్తీర్ణ విస్తరణ కార్యక్రమం (ఏ ఇ పి)

లక్ష్యం: అనుకూలమైన ప్రాంతాలలో కొత్త కొబ్బరి తోటల పెంపకాన్ని ప్రోత్సహించడం.

సహాయం: హెక్టారుకు రూ.56,000/- ల సబ్సిడీ; ఇది రెండు సంవత్సరాల కాలంలో రూ.28,000/- ల చొప్పున రెండు సమాన వాయిదాలలో విడుదల చేయడమవుతుంది.

2.ఎంజిఎన్ఆర్ఇజిఎస్/ విబి-గ్రామ్ (జి) - ఉద్యానవన తోటల పెంపకం అంశం

ఆర్థిక సహాయం: గుంతలు తవ్వడం, మొక్కలు నాటడం, సాగు వనరులు మరియు కూలీ ఖర్చుల కోసం 3 సంవత్సరాల పాటు హెక్టారుకు రూ.2,47,950/- లు.

ప్రయోజనం: ఎంజిఎన్ఆర్ఇజిఎస్ (ఉపాధి హామీ పథకం) కింద సమగ్ర ఉద్యానవన అభివృద్ధి ద్వారా చిన్న మరియు సన్నకారు రైతులకు మద్దతునివ్వడం దీని లక్ష్యం.

(పై సమాధానం గౌరవనీయులైన వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య పరిశ్రమల శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది)

వ్యవసాయ మరియు సహకార (హెచ్&ఎస్) శాఖ

యు. ఓ. నోటు నెం.3378512/హెచ్ఓఆర్టి/2026-హెచ్ఎస్,తేదీ:16.08.2026.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## SESSION VII

**L.A.Q No.1681 (Starred)** **Notice Given by:**

Sri Kotamreddy Sridhar Reddy, M.L.A.

**Will the Minister for Transport be pleased to state:**

a. Whether the Government has noticed that passengers are losing their lives due to frequent fire accidents in private sleeper buses in the State;

b. The number of sleeper buses registered in private and Government Sectors in the State;

c. The action being taken by the Government to prevent fire accidents?

## TRANSPORT, ROADS & BUILDINGS (Tr.I) DEPARTMENT
## ANSWER

**a.** Yes Sir. Instances of fire accidents in private sleeper buses in the State and passengers losing their lives in those accidents have come to the notice of Government.

**b.** In the State of Andhra Pradesh, 16 Sleeper buses were registered in Government sector and 835 Sleeper buses were registered in Private Sector.

**c.** The following preventive steps are being taken on the issue of fire accidents involving private sleeper buses in the State from time to time:

i. Circular instructions were issued to Registering Authorities for strict compliance of rule 128 of Central Motor Vehicles Rules, 1989 which mandates strict construction, safety equipment, and design standards for tourist vehicles, including requirements for structural integrity, lighting, and interior fittings, specifications including specific door dimensions, passenger seating standards, and mandated rear-view mirrors.

ii. Regular special drives are being conducted on Private sleeper buses in the State. The details of cases booked and penalty collected are as follows:

**(P.T.O)**

| YEAR WISE NUMBER OF CASES AND PENALTY COLLECTED | | | |
|---|---|---|---|
| | | | (Amount in Crs) |
| Sl No. | YEAR | No. of Cases | Amount collected |
| 1 | 2025 | 13724 | 11.96 |
| 2 | 2026 Up to July | 9003 | 9.79 |

**(THE ABOVE ANSWER HAS BEEN APPROVED BY THE HON'BLE MINISTER FOR TRANSPORT)**

for SECRETARY TO GOVERNMENT

To
The A.P. Legislative Assembly (Q) Department (300 copies English & Telugu each).

Copy to:
The Director of Translation, A.P., Vijayawada.(with a request to furnish Telugu Translation immediately).
The Secretary to Chief Minister.
The P.S. to Minister for Transport.
The General Administration (L&C) Department.
The PS to Spl. CS to Govt., TR&B Department.
TR&B(General) Department.
Sf/Sc.

**(TR&B(Tr.I) Dept., U.O.Note No. 3364805/611/2026-TRP-I, Dated.14.08.2026.)**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**7వ సమావేశం**

**ప్రశ్న నెం.1681**

**శ్రీ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి,**
**ఎం.ఎల్.ఏ.**

**గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:**

ఏ) రాష్ట్రంలో ప్రైవేట్ స్లీపర్ బస్సులలో తరచుగా జరుగుతున్న అగ్ని ప్రమాదాల కారణంగా ప్రయాణికులు ప్రాణాలు కోల్పోతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా,

బి) రాష్ట్రంలో ప్రైవేట్ మరియు ప్రభుత్వ రంగాలలో నమోదైన స్లీపర్ బస్సుల సంఖ్య ఎంత;

సి) అగ్ని ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

**సమాధానం**

ఏ) అవునండీ, రాష్ట్రంలో ప్రైవేట్ స్లీపర్ బస్సులలో అగ్ని ప్రమాదాలు జరగడం మరియు సదరు ప్రమాదాలలో ప్రయాణికులు ప్రాణాలు కోల్పోవడం వంటి సంఘటనలు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి.

బి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ప్రభుత్వ రంగంలో 16 స్లీపర్ బస్సులు మరియు ప్రైవేట్ రంగంలో 835 స్లీపర్ బస్సులు నమోదు కావడం జరిగింది.

సి) రాష్ట్రంలో ప్రైవేట్ స్లీపర్ బస్సులకు సంబంధించిన అగ్ని ప్రమాదాల విషయంలో ఎప్పటికప్పుడు ఈ క్రింది నివారణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది :

i. పర్యాటక వాహనాల నిర్మాణం, భద్రతా పరికరాలు మరియు డిజైన్ ప్రమాణాలకు నిర్మాణ పటిష్టత, లైటింగ్, అంతర్గత అమరికలు, నిర్దిష్ట తలుపుల కొలతలు, ప్రయాణికుల సీటింగ్ ప్రమాణాలు మరియు తప్పనిసరి రియర్-వ్యూ మిర్రర్‌లతో సహా సంబంధించిన కేంద్ర మోటారు వాహనాల నియమావళి, 1989'లోని రూల్ 128ని కచ్చితంగా పాటించాలని రిజిస్టరింగ్ అధికారులకు సర్క్యులర్ ద్వారా ఆదేశాలు జారీ చేయడమయింది.

ii. రాష్ట్రంలోని ప్రైవేట్ స్లీపర్ బస్సులపై క్రమం తప్పకుండా ప్రత్యేక తనిఖీలు (స్పెషల్ డ్రైవ్స్) నిర్వహించబడుతున్నాయి. నమోదు చేసిన కేసులు మరియు వసూలు చేసిన జరిమానా వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

| సంవత్సరాల వారీగా కేసుల సంఖ్య మరియు వసూలు చేసిన జరిమానా | | | |
|---|---|---|---|
| | | | మొత్తం (కోట్లలో) |
| వరుస సంఖ్య | సంవత్సరం | కేసుల సంఖ్య | వసూలు చేసిన మొత్తం |
| 1 | 2025 | 13724 | 11.96 |
| 2 | 2026 (జులై వరకు) | 9003 | 9.79 |

(పై సమాధానం గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది)

రవాణా, రోడ్లు & భవనాలు, (టిఆర్‌పి–I) శాఖ
(యు.ఓ.నోటు.నెం.3364805/611/2026, తేదీ:14-08-2026)

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**
**SESSION VII**

L.A.Q. No.1742 (S) Notice given by:
Sri Ch.Vamsi Krishna Srinivas, M.L.A.,

**Will the Deputy Chief Minister (Panchayat Raj & Rural Development) be pleased to state:**

## QUESTION

a. Whether the Government has any proposal to install additional Dust suppression systems, Fog canons, development of Green belt and Real-time air quality monitoring stations at Port area, in view of the health of the people of Visakhapatnam Constituency;

b. if so, the details thereof ?

## ENVIRONMENT AND FORESTS DEPARTMENT

## ANSWER

a. Yes sir. The Visakhapatnam Port Authority (VPA) has been instructed to install additional dust suppression systems, real time air quality monitoring stations and to improve the green belt in the Port area.

b. In the Visakhapatnam Port area, the cargo handling, transportation, vehicular movement and road dust contribute for deterioration of air quality during certain months, necessitating periodic strengthening of dust control measures.

The Source Apportionment Study conducted for Visakhapatnam city by Andhra University in 2024 - 25 indicates that the influence of dust emissions from port may extend beyond 2 km and recommended to increase the efficiency of Mechanical Dust Suppression Systems, Dry Fog Systems, proper traffic management and use of EV vehicles for improving air quality in the Port area.

[P.T.O]

During December 2025–January 2026, Visakhapatnam recorded AQI levels ranging from Moderate to Poor. Andhra Pradesh Pollution Control Board intensified inspections and monitoring in these areas. Show Cause notices were issued for levying Environmental Compensation to port and industries for non-compliances.

After periodical reviews, the VPA has implemented dust control measures in a phased manner. Existing 444 sprinklers around stock piles and roads, 14 fog cannons, 4 mechanical sweepers, 10 storage sheds, 25 water tankers, 8 tyre-washing facilities, high-rise wall towards city interface and covered transportation, existing green belt appears to be insufficient to mitigate the air pollution in the port area.

After periodical reviews, directions were issued to the VPA to take stringent measures to mitigate air pollution and improve the air quality in port area.

The VPA has proposed to install 100 additional water sprinklers, 13 dry fog cannons, 8 truck tyre washing facilities, 1 mechanical road sweeping machine and 2 pressurised water tankers. Installation of 3 additional real time ambient air quality monitoring stations is in progress.

VPA has also proposed end-to-end mechanisation for multi cargo and fertiliser handling, transition to green cargo handling practices, construction of wind barriers along the northern and eastern terminals. Coal stock piles near habitations are proposed to be relocated away from habitation.

VPA has been directed to take up plantation in the current season to achieve the mandated target of 33% of green cover in port area.

Reviews are being undertaken with District Administration, Port authorities, stakeholder departments, nearby industries to monitor the implementation of effective dust suppression measures and to improve the air quality in Visakhapatnam.

[P.T.O]

Recently, a meeting was convened on 10.07.2026 with the District Administration, public representatives, stakeholder departments, major industries and APPCB to review the air quality in and around the port area. The stakeholders were directed to strengthen the mechanical dust suppression systems, covered storage and transportation, mechanization of cargo handling, green belt development, and additional online monitoring systems for improving the Air Quality in Visakhapatnam.

E. Narasimhamurthy
for Principal Secretary to Government

To
The Secretary General to State Legislature, A.P.Legislative Assembly, Velagapudi, Guntur District (300 copies both English & Telugu)
**Copy to:**
The Deputy Director, Translation Cell, A.P. Secretariat, Velagapudi.
The PS to Secretary to Chief Minister.
The OSD to Deputy Chief Minister (PR&RD, RWS, E.F.S.& T.).
The P.S. to Prl.Secretary to Government, E.F.S.&T. Department.
The P.S. to Spl.Secretary to Government, E.F.S. & T. Department.
The Assistant Secretary to Chief Minister (7 copies).
The General Administration (GLC) Department.
The Member Secretary, APPCB, Vijayawada.
The E.F.S.&T. (Sec.III) Department.
SF/SC (3375683).

**(ENVIRONMENT AND FORESTS (SEC.I) DEPARTMENT, U.O.Note No.3375683/SEC.I/2026, dated:16.08.2026)**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**7 వ సమావేశం**

**ప్రశ్న.నెం.1742** **శ్రీ సిహెచ్.వంశీ కృష్ణ శ్రీనివాస్, ఎం.ఎల్.ఏ.,**

**గౌరవనీయులైన ఉప ముఖ్యమంత్రి (పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి) గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;**

ఎ. విశాఖపట్నం నియోజకవర్గ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, పోర్టు ప్రాంతంలో అదనపు డస్ట్ సప్రెషన్ సిస్టమ్స్, ఫాగ్ కానన్స్, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి మరియు రియల్ టైమ్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ;

బి. అయితే, వాటి వివరాలు ఏమిటి ?

**సమాధానం**

ఎ. అవునండీ. పోర్టు ప్రాంతంలో అదనపు డస్ట్ సప్రెషన్ సిస్టమ్స్, రియల్ టైమ్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని, అలాగే గ్రీన్ బెల్ట్‌ను మెరుగుపరచాలని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ (VPA)ని ఆదేశించడమైంది.

బి. విశాఖపట్నం పోర్టు ప్రాంతంలో సరుకు రవాణా, వాహనాల కదలిక మరియు రహదారి ధూళి కారణంగా కొన్ని నెలల పాటు గాలి నాణ్యత క్షీణిస్తోంది. అందువల్ల ధూళి నియంత్రణ చర్యలను ఎప్పటికప్పుడు పటిష్టం చేయాల్సిన అవసరం ఉంది. 2024-25 లో విశాఖపట్నం నగరం కోసం ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్వహించిన 'సోర్స్ అపోర్షనమెంట్ స్టడీ' ప్రకారం, పోర్టు నుండి వెలువడే ధూళి ఉద్గారాల ప్రభావం 2 కి.మీలకు మించి విస్తరించే అవకాశం ఉందని తేలింది. పోర్టు ప్రాంతంలో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి మెకానికల్ డస్ట్ సప్రెషన్ సిస్టమ్స్,

డ్రై ఫాగ్ సిస్టమ్స్, సరైన ట్రాఫిక్ నిర్వహణతో పాటు ఈవీ వాహనాల వినియోగాన్ని పెంచాలని ఈ అధ్యయనం సిఫార్సు చేసింది.

డిసెంబర్ 2025–జనవరి 2026 మధ్య కాలంలో, విశాఖపట్నంలో గాలి నాణ్యత సూచీ (AQI) స్థాయిలు 'మోడరేట్' నుండి 'పూర్' (Poor) వరకు నమోదయ్యాయి. దీంతో ఈ ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (APPCB) తనిఖీలు, పర్యవేక్షణను తీవ్రతరం చేసింది. నిబంధనలు పాటించనందుకు గాను, పోర్టుకు మరియు పరిశ్రమలకు పర్యావరణ పరిహారం చెల్లించాలంటూ షోకాజ్ నోటీసులు జారీ చేయబడ్డాయి.

ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించిన తరువాత, విశాఖపట్నం పోర్ట్ యాజమాన్యం (VPA) దశలవారీగా ధూళి నియంత్రణ చర్యలను అమలు చేసింది. స్టాక్ పైల్స్ మరియు రోడ్ల చుట్టూ 444 స్ప్రింక్లర్లు, 14 ఫాగ్ కానన్లు, 4 మెకానికల్ స్వీపర్లు, 10 స్టోరేజ్ షెడ్లు, 25 వాటర్ ట్యాంకర్లు, 8 టైర్-వాషింగ్ సదుపాయాలు, నగర ఇంటర్‌ఫేస్ వైపు ఎత్తైన గోడతో పాటు కవర్ చేయబడిన రవాణా వ్యవస్థలను ఏర్పాటు చేసింది. అయితే, ఓడరేవు ప్రాంతంలో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రస్తుతం ఉన్న గ్రీన్ బెల్ట్ సరిపోదని తెలుస్తోంది.

కాలానుగుణ సమీక్షల తర్వాత, ఓడరేవు ప్రాంతంలో వాయు కాలుష్యాన్ని తగ్గించడానికి మరియు గాలి నాణ్యతను మెరుగుపరచడానికి కఠినమైన చర్యలు తీసుకోవాలని విశాఖపట్నం పోర్ట్ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేయడమైంది.

100 అదనపు వాటర్ స్ప్రింక్లర్లు, 13 డ్రై ఫాగ్ కానన్లు, 8 ట్రక్ టైర్ వాషింగ్ సౌకర్యాలు, 1 మెకానికల్ రోడ్ స్వీపింగ్ మెషిన్, 2 ప్రెషరైజ్డ్ వాటర్ ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని విశాఖపట్నం పోర్ట్ యాజమాన్యం ప్రతిపాదించింది. అలాగే, 3 అదనపు రియల్ టైమ్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్ల ఏర్పాటు పురోగతిలో ఉంది.

మల్టీ కార్గో మరియు ఎరువుల నిర్వహణ కోసం ఎండ్-టు-ఎండ్ యాంత్రీకరణ, పర్యావరణహిత (పచ్చదనంతో కూడిన) కార్గో నిర్వహణ పద్ధతులకు మారడం, ఉత్తర మరియు తూర్పు టెర్మినల్స్ వెంబడి విండ్ బారియర్ల నిర్మాణం చేపట్టాలని కూడా విశాఖపట్నం పోర్ట్ యాజమాన్యం ప్రతిపాదించింది. నివాస ప్రాంతాల సమీపంలో ఉన్న బొగ్గు నిల్వలను అక్కడినుండి దూరంగా తరలించాలని ప్రతిపాదించడమైనది.

ఓడరేవు ప్రాంతంలో 33% గ్రీన్ కవర్ లక్ష్యాన్ని సాధించడానికి ప్రస్తుత సీజన్‌లోనే ప్లాంటేషన్ (మొక్కలు నాటే కార్యక్రమం) చేపట్టాలని విపిఏను ఆదేశించడమైంది.

సమర్థవంతమైన ధూళి నివారణ చర్యల అమలును పర్యవేక్షించడానికి మరియు విశాఖపట్నంలో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి జిల్లా యంత్రాంగం, పోర్ట్ అధికారులు, అనుబంధ శాఖలు మరియు సమీప పరిశ్రమలతో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించబడుతున్నాయి.

ఇటీవల, ఓడరేవు ప్రాంతంలో మరియు దాని చుట్టుపక్కల గాలి నాణ్యతను సమీక్షించడానికి జిల్లా యంత్రాంగం, ప్రజాప్రతినిధులు, అనుబంధ శాఖలు, ప్రధాన పరిశ్రమలు మరియు ఏ పి పి సి బి తో కలిసి 10.07.2026 న ఒక సమావేశం ఏర్పాటు చేయబడింది. విశాఖపట్నంలో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి మెకానికల్ డస్ట్ సప్రెషన్ సిస్టమ్స్, కవర్డ్ స్టోరేజ్, రవాణా మెరుగుదల, కార్గో హ్యాండ్లింగ్ యాంత్రీకరణ, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి మరియు అదనపు ఆన్‌లైన్ మానిటరింగ్ సిస్టమ్‌లను బలోపేతం చేయాలని భాగస్వాములందరినీ ఆదేశించడమైంది.

**(పై సమాధానం గౌరవ ఉప ముఖ్య మంత్రి (పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి) గారి ఆమోదం పొందింది)**

**పర్యావరణ మరియు అడవులు శాఖ,**

**యు.ఓ.నోట్.నెం.3375683/ఎస్ఇసి.I/2026, తేదీ: .16.08.2026)**

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**
**SESSION-VII**

**L.A.Q.No.1671 (S)**

**Notice given by:**
Smt. Miriyala Sirisha Devi,
Smt. Nelavala Vijayasree, M.L.As

Will the Minister for MSME, SERP, NRI Empowerment & Relations be pleased to state:

**QUESTION**

**a)** whether the Government has noticed that the funds allocated under the Unnathi Scheme for the empowerment of women belonging SC, ST Women Self-Help Groups, have been misappropriated;

**b)** if so, the details thereof;

**c)** the action taken by the Government against the persons responsible?

**PANCHAYAT RAJ & RURAL DEVELOPMENT (RD.I) DEPARTMENT**

**ANSWER**

**a)** Yes Sir

**b)** Out of the total loan amount of ₹2029.23 crores sanctioned, a sum of ₹7.6 crores has been identified as misappropriation by field functionaries from the financial year 2014-15 onwards.

**c)** An amount of ₹1.19 crores has been recovered from the concerned individuals, and disciplinary action has been initiated against 69 delinquent field staff.

**(THE ABOVE ANSWER HAS BEEN APPROVED BY THE HON'BLE MINISTER FOR MSME, SERP, NRI EMPOWERMENT & RELATIONS)**

for Ex-Officio Secretary to Government

To
The Secretary General to State Legislature, A.P. Legislative Assembly.
(300 copies in both English and Telugu version)

**[p.t.o]**

**Copy to:**
The Chief Executive Officer, SERP, Vijayawada.
The Assistant Secretary to Chief Minister.
The PS to Secretary to Chief Minister
The OSD to Hon'ble Minister (MSME, SERP, NRI Empowerment & Relations)
The Director of Translations Department
The P.S. to Spl. C.S to Govt. (FAC), PR & RD Department.
The P.S. to Ex-Officio Secretary to Government, PR & RD Department.
The PR & RD (General) Department.
The General Administration (L&C) Department.
e-file.C.No.3368719.

**U.O.Note No.3368719/RD.I/A2/2026, Dated:16-08-2026**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

7 వ సమావేశం

ప్రశ్న నెం:1671

సర్వ శ్రీమతి
మిరియాల శిరీష దేవి,
నెలవల విజయశ్రీ,
ఎం.ఎల్.ఎ.లు

గౌరవనీయులైన ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత & సంబంధాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) దళిత, గిరిజన మహిళా స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళల సాధికారత కోసం ఉద్దేశించిన "ఉన్నతి పథకం" క్రింద కేటాయించిన నిధులు దుర్వినియోగం అయిన విషయం ప్రభుత్వం గుర్తించినదా;

బి) అయినచో, ఆ వివరాలు ఏమిటి;

సి) బాధ్యులైన వ్యక్తులపై ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

సమాధానం

ఎ) అవునండీ.

బి) 2014 -15 ఆర్థిక సంవత్సరం నుండి రూ.2029.23 కోట్ల ఋణం మంజూరు చేయగా, క్షేత్రమ స్థాయి సిబ్బంది ద్వారా రూ.7.6 కోట్ల మేర నిధులు దుర్వినియోగం జరిగినట్లు గుర్తించడమయింది.

సి) సంబంధిత వ్యక్తుల నుండి రూ.1.19 కోట్ల మొత్తాన్ని రికవరీ చేయడమయింది మరియు బాధ్యులైన 69 మంది క్షేత్రస్థాయి సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు ప్రారంభించడమయింది.

(పై సమాధానం గౌరవనీయ ఎంఎస్ఎంఇ, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత & సంబంధాల శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది)

పంచాయత్ రాజ్ & గ్రామీణాభివృద్ధి (ఆర్డి.I)శాఖ

యు.ఓ.నోటు నెం.3368719/ఆర్డి.I/ఎ2/2026, తేదీ:16-08-2026.

17

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**
**SESSION:VII**

**LAQ No.1599(S)**

Given Notice by
Dr.Valmiki Partha Sarathi, MLA

Will the Minister for Endowments be pleased to state:

**QUESTION**

a. whether the Government is contemplating to implement the zonal system in the recruitment of Archakas, Vedic Scholars, Paricharakas and other religious staff in the Temples of the State;

b. whether the Government noticed that injustice is meted out to Archakas and Vedic Scholars belonging to the Rayalaseema region in recruitment in the major Temples of the State;

c. the steps being taken to give priority to locals in recruitment in major temples like Srisailam, Mahanandi, Sri Kalahasthi and Kanipakam;

d. whether there is any proposal to revise the recently issued notifications considering the Rayalaseema zone and provide employment opportunities to local unemployed Archakas and Vedic Scholars;

e. if so, the details thereof?

**REVENUE (ENDOWMENTS.I) DEPARTMENT**

**ANSWER**

a. No sir.
b. No sir.
c. Selection will be made purely basing on merit, sir.
d. No sir.
e. Does not arise, sir.

**(The above answer has been approved by the Hon'ble Minister for Endowments)**

for SECRETARY TO GOVERNMENT(FAC)

To
The Secretary General to State Legislature, APLA, Velagapudi.
**Copy to:**
The Assistant Secretary to Hon'ble C.M., CMO.
The OSD to Hon'ble Minister (Endowments).
The P.S. to Secretary to Government, Endowments Department.
The General Administration (L & C) Department.
The Revenue (B&G) Department.
Sf/Sc.

U.O.Note No.REV01-ENDW/667/2026, Revenue (Endw.I) Dept., Dt:17.08.2026.

17

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

7వ సమావేశం

ప్రశ్న నెం.1599

డా. వాల్మీకి పార్థ సారథి,
ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :

ఎ) రాష్ట్రంలోని దేవాలయాలలో అర్చకులు, వేద పండితులు, పరిచారకులు మరియు ఇతర మత సిబ్బంది నియామకాలలో జోనల్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తోందా;

బి) రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల నియామకాలలో రాయలసీమ ప్రాంతానికి చెందిన అర్చకులు మరియు వేద పండితులకు అన్యాయం జరుగుతోందని ప్రభుత్వం గమనించిందా;

సి) శ్రీశైలం, మహానంది, శ్రీకాళహస్తి మరియు కాణిపాకం వంటి ప్రధాన దేవాలయాల నియామకాలలో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వడానికి తీసుకుంటున్న చర్యలు ఏమిటి;

డి) రాయలసీమ జోన్‌ను పరిగణనలోకి తీసుకుని, ఇటీవల జారీ చేసిన నోటిఫికేషన్‌లను సవరించి మరియు స్థానిక నిరుద్యోగ అర్చకులకు మరియు వేద పండితులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏదైనా ప్రతిపాదన ఉందా?

ఇ) ఉంటే, దాని వివరాలు ఏమిటి?

**సమాధానం**

ఎ) లేదండీ.

బి) లేదండీ.

సి) ఎంపిక పూర్తిగా మెరిట్ పై ఆధారపడి జరుగుతుంది.

డి) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(పై సమాధానం గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది)

రెవెన్యూ (దేవాదాయ.I) శాఖ

(యు.ఓ.నోట్.నెం.రెవెన్యూ01- దేవాదాయ/667/2026(3300700), తేది:17.08.2026)

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## SESSION VII

**L.A.Q No.1653 (Starred)**

**Notice Given by:**
Sri Mohammed Naseer, M.L.A.

**Will the Minister for Transport be pleased to state:**

a. whether it is a fact that accidents are taking place by the heavy vehicles, for not carrying the Reflectors stickers and misfunction of Tail lights on their bodies, as per regulations;

b. if so, the preventive measures being taken in this regard;

c. the details of supervision undertaken for non-issuance of Fitness Certificates (FC) to the defective vehicles?

d. whether there is any proposal with the Government to constitute a Special Task Force to prevent violations by conducting inspections at Toll Plazas;

e. if so, the details thereof?

## TRANSPORT, ROADS & BUILDINGS (Tr.I) DEPARTMENT
## ANSWER

**a.** Yes Sir. It is one of the causes among other reasons for occurrence of accidents.

**b.** All the inspecting agencies have been instructed to conduct thorough check regarding the fixation of reflective tapes while issuing/renewing fitness certificates under Section 56 of MV Act, 1988. The Transport Department has booked 3565 Vehicle Check Reports for violation of the provisions under Rule 104 of CMV Rules, 1989 and collected an amount of Rs.3.24 (Crores) against the vehicles plying on road without fixation of reflective tapes during the period from 01.01.2026 to 31.07.2026.

**c.** As per rule 175 of CMV Rules, 1989 twenty four Automated Testing Stations were established in the state to issue/ renew a certificate of Fitness to the Motor Vehicles without human intervention. These centres are testing the vehicles as per procedure prescribed at CMV Rule 181. These 24 Automated Testing Stations issue/grant the certificate of Fitness to the vehicles only after carrying out the tests prescribed in CMV rule 189. If the vehicle fails in any test, the system will not issue or grant Fitness certificate.

**(P.TO)**

**d. & e.** No sir. However, the district enforcement teams are conducting checks at toll plazas, Highways etc., and booking cases to prevent violations of M.V.Act, 1988. The compounding fees collected relate to all MV Act offences including violations pertaining to reflective tapes as well.

Details of number of Vehicle Check Reports(VCRs) booked

| Sl. No. | Year | No. of VCRs booked | C.F.Collected | To be collected |
|---|---|---|---|---|
| 1 | 2025 | 2,44,604 | 166.89 Crs | 65.75 Crs |
| 2 | 2026 up to July | 1,04,543 | 115.15 Crs | 73.53 Crs |

**(THE ABOVE ANSWER HAS BEEN APPROVED BY THE HON'BLE MINISTER FOR TRANSPORT)**

for SECRETARY TO GOVERNMENT

To
The A.P. Legislative Assembly (Q) Department (300 copies English & Telugu each).
Copy to:
The Director of Translation, A.P., Vijayawada.(with a request to furnish Telugu Translation immediately).
The Secretary to Chief Minister.
The P.S. to Minister for Transport.
The General Administration (L&C) Department.
The PS to Secretary to Govt., TR&B Department.
TR&B(General) Department.
Sf/Sc.

**(TR&B(Tr.I) Dept., U.O.Note No.3360698/603/2026-TRP-I, Dated.17.08.2026.)**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**7వ సమావేశం**

**ప్రశ్న నెం.1653** **శ్రీ మహమ్మద్ నజీర్,**

**ఎం.ఎల్.ఏ.**

**గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారాన్ని తెలియజేస్తారా;**

**ఎ)** **నిబంధనల ప్రకారం భారీ వాహనాలకు రిఫ్లెక్టర్ స్టిక్కర్లు అంటించకపోవడం మరియు వాటి వెనుక లైట్లు సరిగా పనిచేయకపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్న విషయం వాస్తవమేనా;**

**బి)** **అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న నివారణ చర్యలు ఏమిటి;**

**సి)** **లోపభూయిష్ట వాహనాలకు ఫిట్‌నెస్ ధృవపత్రాలను (ఎఫ్‌సి) జారీ చేయకపోవడానికి సంబంధించి చేపట్టిన పర్యవేక్షణ వివరాలు ఏమిటి;**

**డి)** **టోల్ ప్లాజాల వద్ద తనిఖీలు నిర్వహించడం ద్వారా ఉల్లంఘనలను నివారించడానికి ఒక ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా;**

**ఇ)** **అయితే, దానికి సంబంధించిన వివరాలు ఏమిటి?**

**సమాధానం**

**ఎ)** **అవునండీ. ప్రమాదాలు సంభవించడానికి గల ఇతర కారణాలతో పాటు ఇది కూడా ఒక కారణం.**

**బి)** **1988, మోటారు వాహనాల చట్టం లోని 56వ విభాగం క్రింద ఫిట్‌నెస్ ధృవపత్రాలను జారీ చేసేటప్పుడు/పునరుద్ధరించేటప్పుడు రిఫ్లెక్టివ్ టేప్‌లను అతికించడం గురించి క్షుణ్ణంగా తనిఖీ చేయాలని అన్ని తనిఖీ సంస్థలకు ఆదేశాలు జారీ చేయడమయింది. 1989, కేంద్ర మోటారు వాహనాల నియమావళిలోని 104వ నియమం క్రింద ఉన్న నిబంధనలను ఉల్లంఘించినందుకు రవాణా శాఖ 3565 వాహన తనిఖీ నివేదికలను నమోదు చేసింది మరియు 01.01.2026 నుండి 31.07.2026 వరకు రిఫ్లెక్టివ్ టేప్‌లను అతికించకుండా రోడ్డుపై తిరుగుతున్న వాహనాల నుండి రూ.3.24 కోట్ల మొత్తాన్ని వసూలు చేసింది.**

**సి)** **1989, కేంద్ర మోటారు వాహనాల నియమావళిలోని 175వ నియమం ప్రకారం మానవ ప్రమేయం లేకుండా మోటారు వాహనాలకు ఫిట్‌నెస్ ధృవపత్రాన్ని జారీ**

చేయడానికి/పునరుద్ధరించడానికి రాష్ట్రంలో ఇరవై నాలుగు స్వయంచాలక పరీక్షా కేంద్రాలను నెలకొల్పడమయింది. ఈ కేంద్రాలు 181, కేంద్ర మోటారు వాహనాల నియమావళిలో నిర్దేశించిన కార్యవిధానం ప్రకారం వాహనాలను పరీక్షిస్తాయి. 189, కేంద్ర మోటారు వాహనాల నియమావళిలో నిర్దేశించిన పరీక్షలను నిర్వహించిన తర్వాత మాత్రమే ఈ 24 స్వయంచాలక పరీక్షా కేంద్రాలు వాహనాలకు ఫిట్‌నెస్ ధృవపత్రాన్ని జారీ చేస్తాయి/మంజూరు చేస్తాయి. వాహనం ఏదైనా పరీక్షలో విఫలమైతే, వ్యవస్థ ఫిట్‌నెస్ ధృవపత్రాన్ని జారీ చేయదు లేదా మంజూరు చేయదు.

డి) & ఇ) లేదండీ, అయితే 1988 మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనలను నిరోధించటానికి జిల్లా స్థాయి అమలు బృందాలు టోల్‌ప్లాజాలు, హైవేలు మొదలైన వాటి వద్ద తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నారు. వసూలు చేసిన కాంపౌండింగ్ ఫీజులు రిఫ్లెక్టివ్ టేపులకు సంబంధించి ఉల్లంఘనలతో సహా అన్ని మోటారు వాహనచట్ట నేరాలకు సంబంధించినవి.

నమోదు చేయబడిన వాహన తనిఖీ నివేదికల (విసిఆర్‌లు) సంఖ్య వివరాలు

| వరుస సంఖ్య | సంవత్సరం | నమోదైన వాహన తనిఖీ నివేదికల సంఖ్య | వసూలైన కాంపౌండింగ్ ఫీజు | వసూలు చేయాల్సినది |
|---|---|---|---|---|
| 1 | 2025 | 2,44,604 | 166.89 కోట్ల రూపాయలు | 65.75 కోట్ల రూపాయలు |
| 2 | 2026 జూలై వరకు | 1,04,543 | 115.15 కోట్ల రూపాయలు | 73.53 కోట్ల రూపాయలు |

(పై సమాధానం గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది)

రవాణా, రోడ్లు మరియు భవనాల (రవాణ.I) శాఖ

యు.ఓ.నోటు.నెం.3360698/603/2026-టిఆర్‌పి-I, తేదీ:17-08-2026.

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
## SESSION:VII

## "Compensation to Coffee Farmers"

L.A.Q No.1577(Starred)

Notice given by:
Sri Regam Matyalingam, MLA
Sri Matsyarasa Visweswara Raju, MLA

Will the Minister for Agriculture be pleased to state:

## QUESTION

**a)** Whether the Government is aware that thousands of acres of coffee plantation in Araku have suffered severe damage due to Coffee Berry Disease (CBD) this year;

**b)** If so, the extent of area affected; the number of affected persons identified and the compensation paid;

**c)** the details thereof?

AGRICULTURE AND COOPERATION (H&S) DEPARTMENT

## ANSWER

**a)** No Sir.

**b)** A total of 60.80 Ha., extent area affected, 124 no. of farmers identified and Rs.13,67,825/- paid.

**c)** The Government has taken immediate preventive measures to control the spread of the Coffee Berry Borer and released an amount of Rs.7,23,825/- to 81 farmers with an extent of 32.17 Ha., vide G.O.Rt.No.139, Revenue (DM.I) Department, dt:17.12.2025 in 1st spell and further released an amount of Rs.6,44,000/- to 43 farmers vide G.O.Rt.No.54, Revenue (DM.I) Department, dt:24.06.2026 in 2nd spell. The total amount of Rs.13,67,825/- released by the Government.

(THE ABOVE ANSWER HAS BEEN APPROVED BY THE HON'BLE MINISTER FOR AGRICULTURE, COOPERATION, MARKETING, ANIMAL HUSBANDRY, DAIRY DEVELOPMENT & FISHERIES)

Satish V

for EX-OFFICIO SPECIAL CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Andhra Pradesh Legislative Assembly(Qns.) Department.

**Copy to:**

The Director of translation, Secretariat Branch,
The P.S. to Secy. to Chief Minister.
The O.S.D. to Hon'ble Minister (Agri.).
The P.S. to Ex-Officio Special Chief Secretary to Government, Agriculture & Cooperation Department.
The Assistant Secretary to Chief Minister (6 copies)
The General Administration (General, L&C) Department.
The Agriculture & Cooperation (Agri.VI) Department.
SF/SC.

Agriculture & Cooperation (H&S) Department
U.O.Note.No.AGC01-HORT/171/2026-HS, Dated:14.08.2026.

19

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**
**7వ సమావేశం**
**"కాఫీ రైతులకు పరిహారం"**

**ప్రశ్న నెం. 1577**

**సర్వశ్రీ**
**శ్రీ రేగం మత్యలింగం,**
**శ్రీ మత్స్యరాస విశ్వేశ్వర రాజు,**
**ఎం.ఎల్.ఏ.లు.,**

**గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

ఏ) ఈ సంవత్సరం అరకులో వేలాది ఎకరాల కాఫీ తోటలు 'కాఫీ బెర్రీ డిసీజ్' (సిబిడి) కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న విషయం ప్రభుత్వానికి తెలుసా ;

బి) అయితే, దెబ్బతిన్న విస్తీర్ణం ఎంత; గుర్తించిన బాధిత రైతుల సంఖ్య మరియు చెల్లించిన నష్ట పరిహారం ఎంత ;

సి) వాటికి సంబంధించిన వివరాలు ఏమిటి ?

**సమాధానం**

ఏ) లేదండి.

బి) మొత్తం 60.80 హెక్టార్ల విస్తీర్ణం దెబ్బతింది, 124 మంది రైతులను గుర్తించడమయింది. మరియు రూ. 13,67,825/-ల నష్ట పరిహారాన్ని చెల్లించడమయింది.

సి) 'కాఫీ బెర్రీ బోరర్' వ్యాప్తిని అరికట్టడానికి ప్రభుత్వం తక్షణ నివారణ చర్యలు చేపట్టింది. మొదటి విడతలో, 17.12.2025 తేదీనాటి రెవెన్యూ (డిఎం.I) శాఖ, జి.ఓ.ఆర్‌టి.నెం.139, ద్వారా 32.17 హెక్టార్ల విస్తీర్ణం కలిగిన 81 మంది రైతులకు

రూ. 7,23,825/-ల మొత్తాన్ని విడుదల చేయడమయింది, అలాగే రెండవ విడతలో, 24.06.2026 తేదీనాటి రెవెన్యూ (డిఎం.I) శాఖ, జి.ఓ.ఆర్‌టి.నెం.54, ద్వారా 43 మంది రైతులకు రూ. 6,44,000/-ల మొత్తాన్ని విడుదల చేయడమయింది. ప్రభుత్వం మొత్తం రూ. 13,67,825/-ల మొత్తాన్ని విడుదల చేసింది.

**(పై సమాధానం గౌరవనీయులైన వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి & మత్స్యశాఖ మంత్రి గారి ఆమోదం పొందింది)**

**వ్యవసాయ మరియు సహకార (హెచ్ & ఎస్) శాఖ**

**యు.ఓ.నోట్. నెం.ఏజిసి01-హెచ్‌ఓఆర్‌టి/171/2026-హెచ్‌ఎస్, తేది.14.08.2026.**

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Session:VII

LAQ No.1763(S)

Notice given by:
Sri Somireddy Chndra Mohan Reddy, MLA
Smt.Gouthu Sireesha, MLA
Sri Kagitha Krishnaprasad, MLA

Will the Minister for I&I be pleased to state:

a) the project-wise and district-wise details of new ports and fishing harbours proposed and under construction in the State;

b) the total estimated cost, funds allocated, released and spent so far on those projects;

c) the present status of land acquisition, environmental and CRZ clearances and construction of breakwaters, Jetties, dredging, and other infrastructure;

d) the benefits estimated by the Government upon the completion of those ports and fishing harbours in terms of economic growth, exports, fishermens livelihood and employment generation?

**INFRASTRUCTURE & INVESTMENTS (PORTS) DEPARTMENT**

**ANSWER**

a) Ports and fishing harbours have been proposed and are under construction in the State of Andhra Pradeshare as follows:

Ports

1. Ramayapatnam Port — Prakasam District
2. Machilipatnam Port — Krishna District
3. Kakinada Gateway Port — Kakinada District
4. Mulapeta Port (formerly known as Bhavanapadu) - Srikakulam District

Fishing Harbours

Proposed fishing harbours

1. Juvvaladinne- SPSR Nellore District
2. Uppada - Kakinada District.
3. Phase II development of Nizampatnam- Bapatla District.
4. Phase-II development of Machilipatnam- Krishina District.
5. Budagatlapelem – Srikakulam District.
6. Pudimadaka - Anakapalli District.
7. Kothapatnam - Prakasam District.

Under construction

1. Juvvaladinne — SPSR Nellore District
2. Nizampatnam — Bapatla District
3. Machilipatnam — Krishna District
4. Uppada — Kakinada District

b) The details are provided in annexure-I.

c) The details are provided in annexure-II.

d) The details are provided in annexure-III.

(THE ABOVE ANSWER HAS BEEN APPROVED BY THE HON'BLE MINISTER FOR I&I)

for SECRETARY TO GOVERNMENT

To
The AP Legislative Assembly (Qns) Department.
(300 copies in each English and Telugu)
The PS to Hon'ble Minister, I&I Department.
The A.S to Hon'ble Chief Minister.
The PS to Chief Secretary to Government.
The Director of Translation, AP, Secretariat.
(with a request to translate into telugu version)
Copy to:
The Chief Executive Officer, AP Maritime Board.
The PS to Secretary to Government, I&I Department.
The General Administration (L&C) Department.

(U.O.Note.No.INI01-PORT/157/2026, I&I Department, dated:15.08.2026 )

## Annexure-I to the LAQ No.1763 (S)

PORTS

Amount in Crores

| S. No | Name of the Port | Estimated Cost (in Crs) | Funds allocated by Govt A.P | Funds released through APMB | Total Funds spent |
|---|---|---|---|---|---|
| 1 | Ramayapatnam Port, constructed under EPC Mode | 4929.390 | 100 | 3183.29 | 3183.29 |
| 2 | Machilipatnam Port, constructed under EPC Mode | 5155.730 | 150 | 2763.56 | 2763.56 |
| 3 | Kakinada Gateway Port, Kakinada under PPP Mode | 2620.00 | 50 | Nil | Nil |
| 4 | Mulapeta Port (formally knowas Bhavanapadu) constructed under EPC Mode | 4361.910 | 100 | 3228.79 | 3228.79 |
| | Total Amount | 17067.03 | 400 | 9175.64 | 9175.64 |

FISHING HARBOURS:

Amount in Crores

| S.No | Name of the Fishing harbour | Estimated Cost | Funds allocated | | | | Funds released by | | | | Total Funds spent |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | GoI | Govt A.P | FIDF | NIDA | GoI | Govt A.P | APMB | SACI Loan | |
| 1 | Juvvala dinne | 288.80 | 144.40 | 144.40 | ---- | ---- | 138.29 | 105.25 | | | 306.29 |
| 2 | Nizampatnam | 451.00 | --- | 30.10 | 150.00 | 270.90 | 40.89 | --- | 695.56 | 100.00 | 281.53 |
| 3 | Machilipatnam | 422.00 | --- | 27.20 | 150.00 | 244.80 | | ---- | | | 243.62 |
| 4 | Uppada | 361.00 | --- | 21.10 | 150.00 | 189.90 | | | | | 248.55 |
| | Total | 1522.80 | 144.40 | 222.80 | 450.00 | 705.60 | 179.18 | 105.25 | 695.56 | 100.00 | 1079.99 |

B.C.JANARDHANA REDDY
HON'BLE MINISTER FOR I&I

## Annexure-II to the LAQ No.1763 (S)

I. Ports:

| S.No. | Name of the Port | Land acquisition | Environmental and CRZ Clearances | Present status of Construction of breakwaters, jetties, dredging, and other infrastructure |
|---|---|---|---|---|
| 1 | Ramayapatnam Port, constructed under EPC Mode | 95.53% acquired out of Total Extent of 850.79 Acs | Received | 81.45% achieved |
| 2 | Machilipatnam Port, constructed under EPC Mode | 100% acquired | Received | 59.24% achieved |
| 3 | Mulapeta Port (formally know as Bhavanapadu) constructed under EPC Mode | 55.59% acquired out of Total Extent of 1524.10 Acs | Received | 76.17% achieved |
| 4 | Kakinada Gateway Port, Kakinada under PPP Mode | 55.29% acquired out of Total Extent of 2015 Acs | Received | 33.04% achieved |

(ii) Fishing Harbours:

| S.No. | Name of the Fishing Harbour | Land Status | Status of EC & CRZ Clearances | Work Status Physical Progress |
|---|---|---|---|---|
| 1 | Juvvaladinne, SPSR Nellore | 100% Acquired | Received | 97.98% achieved |
| 2 | Nizampatnam, Bapatala | 100% Acquired | Received | 81.61% achieved |
| 3 | Machilipatnam, Krishna | 100% Acquired | Received | 71.96% achieved |
| 4 | Uppada, Kakinada | 100% Acquired | Received | 86.24% achieved |

B.C.JANARDHANA REDDY
HON'BLE MINISTER FOR I&I

**Annexure-III to the LAQ No.1763 (S)**

**PORTS:**

- The total Cargo capacity will be increased by about 108.5 MMTA.
- These ports will reduce Logistics cost by 30-50% per Ton/Kms.
- An initial Capex investment of ₹4,000 crore in port infrastructure attracts of ₹20,000-₹40,000 Crore (1:5 to 1:10 Capital ratio) in private industrial investments adjacent to Port Zone.
- Every direct job created in port management or marine services is expected to generate approximately 2-3 indirect jobs in allied sectors such as warehousing, trucking, hospitality and other secondary services.
- Operational ports generate hundreds of crores annually in maritime tariffs, berth hire charges, customs duties, and local GST revenue, boosting Gross State Domestic Product (GSDP).
- Regional districts hosting major port-based industrial corridors often experience per capita income growth rates 5% to 10% higher than national average.

**FISHING HARBOURS:**

- Total value of fish catch value will be increased to Rs.1874.94 crores per annum.
- About 36,100 Fishermen livelihood will be benefited.
- The employment will be generated for about 616 No's
- Economic Growth:1-2 % will be increased.
- Exports:5-10 % will be increased.

B.C.JANARDHANA REDDY
HON'BLE MINISTER FOR I&I

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

7వ సమావేశం

ప్రశ్న నెం.1763

సర్వశ్రీ /శ్రీమతి
సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి,
గౌతు శిరీష,
కాగిత కృష్ణప్రసాద్,
ఎం.ఎల్.ఏ.లు.,

గౌరవనీయులైన మౌలికసదుపాయాలు &పెట్టుబడుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) రాష్ట్రంలో ప్రతిపాదించబడి మరియు నిర్మాణంలో ఉన్న కొత్త ఓడరేవులు మరియు ఫిషింగ్ హార్బర్లకు సంబంధించి ప్రాజెక్టుల వారీ మరియు జిల్లా వారీ వివరాలు ఏమిటి ;

బి) సదరు ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం, కేటాయించిన, విడుదల చేసిన మరియు ఇప్పటివరకు ఖర్చు చేసిన నిధులు ఎంత ;

సి) భూసేకరణ, పర్యావరణ మరియు సిఆర్‌జెడ్ అనుమతులు, అలల కట్టలు, జెట్టీలు, డ్రెడ్జింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణం యొక్క ప్రస్తుత స్థితి ఏమిటి ;

డి) సదరు ఓడరేవులు మరియు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం పూర్తయిన తర్వాత ఆర్థిక వృద్ధి, ఎగుమతులు, మత్స్యకారుల జీవనోపాధి మరియు ఉపాధి కల్పన పరంగా ప్రభుత్వం అంచనా వేసిన ప్రయోజనాలు ఏమిటి ?

సమాధానం

ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతిపాదించబడి, నిర్మాణంలో ఉన్న ఓడరేవులు మరియు ఫిషింగ్ హార్బర్లు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

ఓడరేవులు

1. రామాయపట్నం ఓడరేవు - ప్రకాశం జిల్లా
2. మచిలీపట్నం ఓడరేవు - కృష్ణా జిల్లా
3. కాకినాడ గేట్‌వే ఓడరేవు - కాకినాడ జిల్లా
4. మూలపేట ఓడరేవు (పూర్వం భావనపాడుగా పిలువబడేది) - శ్రీకాకుళం జిల్లా

## మత్స్య రేవులు

ప్రతిపాదిత ఫిషింగ్ హార్బర్లు

| | |
|---|---|
| 1. జువ్వలదిన్నె | - ఎస్.పి.ఎస్.ఆర్. నెల్లూరు జిల్లా |
| 2. ఉప్పాడ | - కాకినాడ జిల్లా. |
| 3. నిజాంపట్నం రెండవ దశ అభివృద్ధి | - బాపట్ల జిల్లా. |
| 4. మచిలీపట్నం రెండవ దశ అభివృద్ధి | - కృష్ణా జిల్లా. |
| 5. బుడగట్లపాలెం | - శ్రీకాకుళం జిల్లా. |
| 6. పూడిమడక | - అనకాపల్లి జిల్లా. |
| 7. కొత్తపట్నం | - ప్రకాశం జిల్లా. |

నిర్మాణంలో ఉన్నవి

| | |
|---|---|
| 1. జువ్వలదిన్నె | - ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా |
| 2. నిజాంపట్నం | - బాపట్ల జిల్లా |
| 3. మచిలీపట్నం | - కృష్ణా జిల్లా |
| 4. ఉప్పాడ | - కాకినాడ జిల్లా |

బి) వివరాలు అనుబంధం-I లో ఇవ్వబడ్డాయి.

సి) వివరాలు అనుబంధం-II లో ఇవ్వబడ్డాయి.

డి) వివరాలు అనుబంధం-III లో ఇవ్వబడ్డాయి.

(పై సమాధానం గౌరవనీయ మౌలికసదుపాయాలు &పెట్టుబడుల శాఖ మంత్రి గారి ఆమోదం పొందింది)

మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల (ఓడరేవులు) శాఖ

(యు.ఓ.నోట్ నెం.ఐ ఎన్ ఐ 01-ఓడరేవులు/157/2026, తేదీ: 15.08.2026)

## శాసనసభ ప్రశ్న నెం.1763 కు అనుబంధం-I

ఓడరేవులు (మొత్తం కోట్లలో)

| వరుస సంఖ్య | ఓడరేవు పేరు | అంచనా వ్యయం (కోట్లలో) | ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిన నిధులు | ఏపిఎంబి ద్వారా విడుదలైన నిధులు | వెచ్చించిన మొత్తం నిధులు |
|---|---|---|---|---|---|
| 1 | రామాయపట్నం ఓడరేవు, ఈపిసి విధానంలో నిర్మించబడుతోంది | 4929.390 | 100 | 3183.29 | 3183.29 |
| 2 | మచిలీపట్నం ఓడరేవు, ఈపిసి విధానంలో నిర్మించబడుతోంది | 5155.730 | 150 | 2763.56 | 2763.56 |
| 3 | కాకినాడ గేట్‌వే ఓడరేవు, కాకినాడ (పిపిపి విధానం కింద) | 2620.00 | 50 | ఏమీలేవు | ఏమీలేవు |
| 4 | మూలపేట ఓడరేవు (గతంలో భావనపాడు అని పిలిచేవారు), ఈపిసి విధానంలో నిర్మించబడుతోంది | 4361.910 | 100 | 3228.79 | 3228.79 |
| మొత్తం | | 17067.03 | 400 | 9175.64 | 9175.64 |

ఫిషింగ్ హార్బర్లు : (మొత్తం కోట్లలో)

| వ. సం | ఫిషింగ్ హార్బర్ | అంచనా ధర | కేటాయించిన నిధులు | | | | విడుదల చేసిన నిధులు | | | | ఖర్చు చేసిన నిధులు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | కేంద్రప్రభుత్వం | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం | ఎఫ్ఐడి ఎఫ్ | ఎన్ ఐ డి ఎఫ్ | కేంద్రప్రభుత్వం | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం | ఎపిఎంబి | ఎస్ ఎ సి ఐ రుణం | |
| 1 | జువ్వల దిన్నె | 288.80 | 144.40 | 144.40 | ---- | ---- | 138.29 | 105.25 | 695.56 | 100.00 | 306 .29 |
| 2 | నిజాం పట్నం | 451.00 | - | 30.10 | 150.00 | 270.90 | 40.89 | - | | | 281.53 |
| 3 | మచిలీ పట్నం | 422.00 | - | 27.20 | 150.00 | 244.80 | | - | | | 243.62 |
| 4 | ఉప్పాడ | 361.00 | - | 21.10 | 150.00 | 189.90 | | | | | 248.55 |
| మొత్తం | | 1522.80 | 144.40 | 222.80 | 450.00 | 705.60 | 179.1 | 105.25 | 695.56 | 100.00 | |

**బి.సి. జనార్ధన రెడ్డి**

**గౌరవ మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి**

## శాసనసభ ప్రశ్న నెం.1763 కు అనుబంధం-II

**I. ఓడరేవులు:**

| క్ర.సం. | ఓడరేవు పేరు | భూసేకరణ | పర్యావరణ మరియు సిఆర్ జెడ్ (సిఆర్‌జెడ్ ) అనుమతులు | బ్రేక్‌వాటర్లు, జెట్టీలు, డ్రెడ్జింగ్ మరియు ఇతర మౌలిక సదుపాయాల నిర్మాణ ప్రస్తుత స్థితి |
|---|---|---|---|---|
| 1 | రామాయపట్నం పోర్టు, ఇపిసి విధానంలో నిర్మాణంలో నిర్మించబడింది | మొత్తం 850.79 ఎకరాల విస్తీర్ణానికి గానూ 95.53 శాతం సేకరించబడింది | అందాయి | 81.45శాతం పూర్తయింది |
| 2 | మచిలీపట్నం పోర్టు, ఇపిసి విధానంలో నిర్మాణంలో నిర్మించబడింది | 100 శాతం సేకరించబడింది | అందాయి | 59.24 శాతం పూర్తయింది |
| 3 | మూలపేట పోర్టు (పూర్వ నామం భావనపాడు) ఇపిసి విధానంలో నిర్మాణంలో నిర్మించబడింది | మొత్తం 1524.10 ఎకరాల విస్తీర్ణానికి గానూ 55.59 శాతం సేకరించబడింది | అందాయి | 76.17 శాతం పూర్తయింది |
| 4 | కాకినాడ గేట్‌వే పోర్టు, కాకినాడ, పిపిపి (పిపిపి) విధానం క్రింద | మొత్తం 2015 ఎకరాల విస్తీర్ణానికి గానూ 55.29 శాతం సేకరించబడింది | అందాయి | 33.04 శాతం పూర్తయింది |

**(ii) ఫిషింగ్ హార్బర్లు:**

| క్ర.సం. | ఫిషింగ్ హార్బర్ పేరు | భూమి స్థితి | ఈ.సి మరియు సిఆర్‌జెడ్ అనుమతుల స్థితి | పని స్థితి భౌతిక పురోగతి |
|---|---|---|---|---|
| 1 | జువ్వలదిన్నె, ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు | 100 శాతం సేకరించబడింది | లభించాయి | 97.98 శాతం పూర్తయింది |
| 2 | నిజాంపట్నం, బాపట్ల | 100 శాతం సేకరించబడింది | లభించాయి | 81.61 శాతం పూర్తయింది |
| 3 | మచిలీపట్నం, కృష్ణా | 100 శాతం సేకరించబడింది | లభించాయి | 71.96 శాతం పూర్తయింది |
| 4 | ఉప్పాడ, కాకినాడ | 100 శాతం సేకరించబడింది | లభించాయి | 86.24 శాతం పూర్తయింది |

బి.సి.జనార్ధన రెడ్డి
గౌరవ మౌలిక సదుపాయాలు మరియు
పెట్టుబడుల శాఖ మంత్రి

## శాసనసభ ప్రశ్న నెం.1763 కు అనుబంధం-III

**ఓడరేవులు :**

- మొత్తం కార్గో సామర్థ్యం సుమారు 108.5 ఎంఎంటిపి మేర పెరుగుతుంది.
- ఈ ఓడరేవులు లాజిస్టిక్స్ ఖర్చును టన్ను/కి.మీ.కు 30-50శాతం మేర తగ్గిస్తాయి.
- పోర్ట్ మౌలిక సదుపాయాలలో పెట్టే రూ.4,000 కోట్ల ప్రాథమిక మూలధన పెట్టుబడి పోర్ట్ జోన్‌కు అనుకొని ఉన్న ప్రాంతాలలో రూ.20,000- రూ.40,000 కోట్ల (1:5 నుండి 1:10 మూలధన నిష్పత్తి) ప్రైవేట్ పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షిస్తుంది.
- పోర్ట్ మేనేజ్‌మెంట్ లేదా మెరైన్ సర్వీసెస్‌లో సృష్టించబడిన ప్రతి ఒక్క ప్రత్యక్ష ఉద్యోగం ద్వారా వేర్‌హౌసింగ్ (గిడ్డంగి), ట్రక్కింగ్, హాస్పిటాలిటీ మరియు ఇతర ద్వితీయ శ్రేణిసేవలు వంటి అనుబంధ రంగాలలో సుమారు 2-3 పరోక్ష ఉద్యోగాలు సృష్టించబడతాయని ఆశించడమయింది.
- నిర్వహణలో ఉన్న ఓడరేవులు ఏటా సముద్ర సుంకాలు, బెర్త్ అద్దె ఛార్జీలు, కస్టమ్స్ డ్యూటీలు మరియు స్థానిక జిఎస్‌టి రాబడి రూపంలో వందల కోట్ల రూపాయలను ఆర్జిస్తూ రాష్ట్ర స్థూల దేశీయోత్పత్తి (జిఎస్‌డిపి) ని పెంచుతాయి.
- ప్రధాన ఓడరేవు-ఆధారిత పారిశ్రామిక కారిడార్లను కలిగి ఉన్న ప్రాంతీయ జిల్లాల్లో తలసరి ఆదాయ వృద్ధి రేట్లు తరచుగా జాతీయ సగటు కంటే 5శాతం నుండి 10శాతం వరకు ఎక్కువగా ఉంటాయి.

**ఫిషింగ్ హార్బర్లు :**

- పట్టుకున్న చేపల మొత్తం విలువ సంవత్సరానికి రూ.1874.94 కోట్లకు పెరుగుతుంది.
- సుమారు 36,100 మంది మత్స్యకారుల జీవనోపాధికి ప్రయోజనం చేకూరుతుంది.
- సుమారు 616 మందికి ఉపాధి కల్పించబడుతుంది.
- ఆర్థిక వృద్ధి: 1-2శాతం మేర పెరుగుతుంది.
- ఎగుమతులు: 5-10 శాతం మేర పెరుగుతాయి.

బి.సి.జనార్థన్ రెడ్డి
గౌరవ మౌలిక సదుపాయాలు మరియు
పెట్టుబడుల శాఖ మంత్రి